రాజన్న ఉద్యోగులకు చేదు అనుభవం

వేములవాడ, నవంబర్ 20 : వేములవా డ రాజన్న ఆలయాన్ని దర్శించుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం రాగా, ఆలయంలో పనిచేస్తున్న పలు విభాగాల ఉద్యోగులకు చేదు అనుభవం ఎదురైంది. స్వామివారి ఆలయంలో పనిచేస్తున్న పర్యవేక్షకులు తిరుపతిరావు, వరి నర్సయ్య, పీఆర్‌వో విభాగం సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సా యిలకు సీఎం పర్యటనకు సంబంధించిన పాసులు లభించలేదు. అయితే ప్రధానంగా ఆలయంలో విధులు నిర్వర్తించే పర్యవేక్షకులకు సీఎం పర్యటనకు సంబంధించిన పా సులు కేటాయించకపోవడంపై ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పర్యవేక్షకులు ఉండాల్సిన స్థానంలో ఇతరులకు పాసులు ఇవ్వడాన్ని వారు కొంత ఆవేదనకు లోనైనట్టు తెలిసింది. ఈ విషయమై ఈవో వినోద్ రెడ్డి వివరణ కోరగా. పోలీస్ భద్రతా కారణాల దృశ్య అనుమతించిన వా రికి మాత్రమే పాసులు అందాయని ఇందు లో తమ ప్రమేయం ఏమీ లేదని వివరణ ఇచ్చారు.

పాఠశాల సమయానికి బస్సులు రావడం లేదు

వీర్నపల్లి, నవంబర్ 20 : పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి బస్సులు రావడం లేదని మండలకేంద్రంలో విద్యార్థులు బుధవారం అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మండలంలోని శాంతినగర్, వన్‌పల్లి, మద్దిమల్ల, బంజేరు నుంచి నిత్యం వందలాది మంది విద్యార్థులు వీర్నపల్లిలో చదువుకోవడానికి వస్తారని తెలిపారు. పాఠశాల సమయానికి బస్సులు రాకపోవడంతో స్టడీ అవర్స్‌కు హాజరు కాలేకపోతున్నామని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమయానికి బస్సులు వచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. మరాటి మల్లేశం @ మల్లయ్య, S/o. దుర్గయ్య, R/o. వెంకట్‌రావుపల్లి, నర్సింగాపూర్, బోయినిపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన భాశీస్థలం దీని యొక్క విస్తీర్ణం: 136.73 చ।।గ॥ మరియు దీని యొక్క సర్వే నెం. 338ఇ, వెంకట్‌రావుపల్లి గ్రామం, H/o నర్సింగాపూర్ గ్రామం బోయినిపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా లోకల దానిని నాక్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబందించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో. ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని దృవీకరించబడును.

తేది : 20-11-2024 స్థలము: సిరిసిల్ల

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్, ఇ.నెం.3-7-852/1. వాచిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189



ఎల్లారెడ్డిపేట: అరెస్టయిన బీఆర్ఎస్ నాయకులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ఇల్లంతకుంట: అరెస్ట్ అయి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మాజీ సర్పంచులు

సిరిసిల్ల టౌన్: పోలీస్‌స్టేషన్‌లో కాటన్ పరిశ్రమ యజమానులు

కాంగ్రెస్‌ది నిర్బంధ పాలన

- అక్రమ అరెస్ట్‌లను ఖండించిన గులాబీ శ్రేణులు
- సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

గంభీరావుపేట: పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

ముస్తాబాద్ : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులతో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, నవంబర్ 20 : ముఖ్యమంత్రి వేములవాడ పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచే బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాలకు తరలించారు. రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాల గొంతునొక్కడమే లక్ష్యంగా పని చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శించారు. తమను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బందపాలనను కొనసాగిస్తున్నదని వారు ఆరోపించారు. సమస్యలపై ప్రశ్నిస్తే.. అరెస్టులు చేయడమేనా ప్రజాపాలన అని విమర్శించారు. అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే.. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ముందస్తుగా అరెస్టులు చేయడమేంటని మాజీ సర్పంచులు ప్రశ్నించారు. ఈ క్రమంలో సిరిసిల్ల పట్టణ బీఆర్ఎస్ నాయకులను బుధవారం వేకువజామునే పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ, వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇవ్వాలని కోరిన వారిని, బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. బతుకమ్మ చీరల పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కొత్త ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంఘాల నిర్వాహకులను బెదిరింపులకు గురిచేసి సభకు తరలించారన్నారు. ఏడాది కావస్తున్న ఎన్నికల హామీలు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నారం శ్రీనివాస్, లింగంపల్లి సత్యానారాయణ, దూస వినయ్, గుండ్లపల్లి పూర్ణచందర్, సుంకపాక మనోజ్ కుమార్, కంచర్ల రవిగౌడ్, సబ్బని హరీశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులుఅదుపులో కాటన్ యజమానులు..

సిరిసిల్ల కాటన్ వస్త్ర పరిశ్రమ జేఏసీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వం కాటన్ పరిశ్రకు ఆర్డర్ల ఇవ్వాలని కోరిన తమను ముందస్తు అరెస్ట్ చేయడం విచారకరమన్నారు. ఇక్కడ ఆడెపు రవీందర్, గౌడ వాసు ఉన్నారు.

గంభీరావుపేట. నవంబర్ 20: ఆయా గ్రామాల మాజీ సర్పంచులను మంగళవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామాభివృద్ధికి అప్పులు తెచ్చి చేసిన పనుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఇక్కడ మాజీ సర్పంచులు ఎడబోయిన రాజు, అల్లె సత్యం, అజ్మీరా బాల్యానాయక్, తదితరులు ఉన్నారు

రుద్రంగి : బీఆర్ఎస్ నేతలు, మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 20: మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కోల నర్సయ్య, ఎడ్ల సందీప్, భూక్యా ప్రభునాయక్, ఎడ్ల లక్ష్మణ్, చందనం శివరామకృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య స్థానిక ఠాణాలో వారిని పరామర్శించి, మాట్లాడారు. ప్రజాపాలనలో నిరసనలు చేసే స్వేచ్ఛనిస్తామని చెప్పి.. అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇల్లంతకుంట, నవంబర్ 20: అన్ని గ్రామాల మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఇక్కడ మాజీ సర్పంచులు కట్ట వెంకట్‌రెడ్డి, బిల్లవేని పరశురాములు, ముస్కు మల్లయ్య, తదితరులు ఉన్నారు.

వేములవాడ రూరల్/బోయినపల్లి, నవంబర్ 20: వేములవాడ మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, నాయకులు రాసూరి రాజేశం, రాములును పోలీసులు అరెస్ట్ చేసి బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే బీజేపీ నాయకుడు ఎర్రం మహేశ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే మాజీ సర్పంచులను అరెస్ట్ చేశారు.

చందుర్తి, నవంబర్ 20: బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సర్పంచుల ఫోరం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, మాజీ ప్రజాప్రతినిధులు లింగంపల్లి కరుణాకర్, సిరికొండ ప్రేమలతశ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, బత్తుల కమలాకర్, కమలాకర్‌రావు, లక్ష్మీనారాయణ, పరశురాములును అరెస్ట్ చేశారు.

వేములవాడ రూరల్: మాజీ జడ్పీటీసీ రవిని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

రుద్రంగి, నవంబర్ 20సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, మాజీ సర్పంచులు గుగులోత్ మోహన్, గుగులోత్ మంగిలాల్, ఏఎంసీ మాజీ చెర్మన్ కంటె రెడ్డి, నాయకులు మాడిశెట్టి ఆనందం, గజన్‌లాల్, చెప్యాల గణేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ సరికాదు: ఆగయ్య

ముస్తాబాద్, నవంబర్ 20: వేములవాడలో సీఎం పర్యటన సందర్భంగా జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులను అర్ధరాత్రి వేళలో పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సరికాదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండిపడ్డారు. బుధవారం ఆయన మండల పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులను కలిసి మాట్లాడారు. మేనిఫెస్టో అమలు చేయాలని ఎక్కడ ప్రశ్నిస్తారనే భయంతో బీఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. 11 నెలల పాలనలోనే కాంగ్రెస్‌ను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, మాజీ సర్పంచు లు దమ్మ రవీందర్‌రెడ్డి, అగ్రరం లక్ష్మణ్, నాయకులు తాడేపు ఎల్లం శ్రీనివాస్, మండల యుత్ అధ్యక్షుడు శీలం స్వామి, ఎద్దండి నర్సింహ్మారెడ్డి, భరత్, సర్వర్‌పాషా, జాంగీర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

అభద్రతా భావంతో అరెస్టులు

ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నిర్బంధకాండ కొనసాగిస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ప్రజలు ఎక్కడ నిలదీస్తారోనన్న భయం, అభద్రతా భావంతో ప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలను పోలీసులతో అరెస్టు చేయించడం ఎంత వరకు సమంజసం. నేతన్నకు ఇచ్చిన హామీలు అడిగే హక్కులేకుండా చేస్తున్నరు. మాజీ సర్పంచులు బకాయిలు ఇవ్వమని అడగడం తప్పా? ఉదయం నుంచే అరెస్టులు చేసి పొద్దంతా స్టేషన్‌లో ఉంచుకుని ఇబ్బందులు పెట్టడం ప్రజాపాలన అంటారా? చెప్పాలి.

– జిందం చక్రపాణి, బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

చందుర్తి, నవంబర్ 20 : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలకు మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, 9వ తరగతి , 10వ తరగతి విద్యార్థుల బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఏడాది తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో లక్షల కొద్దీ అప్పులు చేసి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నా నెలనెలా బిల్లులు రావడం లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల జీతం ఇస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు కేరళ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లుగా నెలకు 26 వేల వేతనం తెలంగాణ ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి మూడుసార్లు నిత్యావసర సరుకులు ధరలను పెంచి మోయలేని భారాన్ని మోగిందన్నారు. పిల్లలకు వంట చేయ లేని పరిస్థితిలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారన్నారు. ప్రభుత్వ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే సరఫరా చేసి, నెలకు పదివేల జీతం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ 10,11 తేదీల్లో టోకెన్ సమ్మెకు వెళ్తుమన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి విజయ, చిలుక లక్ష్మి, లింగంపల్లి లక్ష్మి, పద్మ, భాగ్యవ్వ, రజిత, రేణుక, సత్తయ్య, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయం ప్రారంభం

ఎస్పీ అఖిల్ మహాజన్‌ను అభినందిస్తున్న మంత్రి పొన్నం

తెలంగాణ చౌక్, నవంబర్ 20 : జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సీఎం రేవంతర్‌రెడ్డి వేములవాడలోని గుడిచెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని బుధవారం ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డీజీపీ జితేందర్, పోలీస్ హౌసింగ్‌బోర్డ్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా కార్యాలయాన్ని సందర్శించి, ఎస్పీ అఖిల్ మహాజన్‌ను తన సీటులో కూర్చోబెట్టి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా డీజీపీ మాట్లాడుతూ నేటి నుంచి నూతన కార్యాలయ సేవలు ప్రజలకు సౌకర్యార్థం అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. డీపీవో కార్యాలయం ద్వారా జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, మురళి కృష్ణ, ఆర్ఐలు, సీఐలు, డీపీవో సిబ్బంది ఉన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు భాస్కర్

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

కలెక్టరేట్, నవంబర్ 20 : పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ఇందిరమ్మ ఇండ్లు, కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. ఈ మేరకు బుధవారం రాజన్నసిరిసిల్ల జిల్లా సీపీఎం జిల్లా మూడో మహాసభల ప్రారంభం సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఎం ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇందిరమ్మ ఇండ్లు అన్ని రంగాల సమస్యలు పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని, మహిళలకు రూ. 2500 పింఛన్ అనేక హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిందని, కానీ, ఇప్పటికీ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. అనేక రకాల కార్మికులు పోరాటాలకు వస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలు పెరుగుతున్నా అరికట్టడం లేదని, పేదల సొమ్మును దోచి బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతోందన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను ప్రజల దృష్టి మళ్లించేందుకు కులం, మతం పేరుతో రాజకీయం చేస్తుందన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ స్వార్థాలకు కోసం కష్టజీవుల జీవితంలో ఆడుకుం టున్నారన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే పోరాటాలే మార్గమని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాలో సీపీఎం ఇందిరమ్మ ఇండ్ల కోసం, పవర్లూమ్ కార్మికుల వర్కర్ టూ ఓనర్ కోసం, కార్మికుల సమస్యల కోసం రైతుల వ్యవసాయ కార్మికుల యువజన విద్య వైద్యం కోసం రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మహాసభలలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, గన్నారపు నరసయ్య, జవ్వాజీ విమల, మల్లారం అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, ముక్తిమంతా అశోక్, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, శ్రీరామ్ సదానందం, సీపీఎం పట్టణ కార్యదర్శి అన్నల్లాస్ గణేశ్ సీపీఎం నాయకులు వెలిగేటి రాజశేఖర్, రమేశ్ చంద్ర మంద అనిల్ గుండు రమేశ్ సిరిమల సత్యం సావనపల్లి రాములు మంద అనిల్, రాకేశ్, మహేశ్ పాల్గొన్నారు.

మహిళా సంఘ భవనం ప్రారంభిస్తున్న కొండూరి రవీందర్

మహిళలు ఐక్యతతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

గంభీరావుపేట, నవంబర్ 20 : మహిళలు ఐక్యతతో ఉంటూ తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాప్స్ క్యాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని దోసల గూడెం కాలనీలో ఏర్పాటు చేసుకున్న గ్రామైక్య మహిళా సంఘ భవనాన్ని బుధవారం స్థానిక గ్రామైక్య మహిళా సంఘంను సంఘ సభ్యులతో కలిసి కొండూరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దోసల లత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎగదండి స్వామి, గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు శైలజ, నేతలు గంధ్యాడపు రాజు, రాజవీర్, సంఘ సభ్యులు ఉన్నారు.

అభినందనలు

ఆంధ్రప్రదేశ్ రజక ఫెడరేషన్ చైర్మన్‌ను కలిసిన శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 20 : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రజక ఫెడరేషన్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న న్యాయవాది సీ సావిత్రిని బుధవారం సిరిసిల్ల రజక సంఘం నాయకులు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, ఎల్లారెడ్డిపేట మండలాధ్యక్షుడు నర్సింహులు, సిరిసిల్ల పట్టణ రజక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

- 15 రోజుల క్రితం ఘటన
- చికిత్స పొందుతూ బుధవారం మృతి

రాజశేఖర్‌రెడ్డి(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 20 : పదిరకు చెందిన ఇర్రి రాజశేఖర్ రెడ్డి(38) 15 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై దవాకానలో చేరగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 5న రాగట్లపల్లి నుంచి పదిరకు వెళ్తున్న క్రమంలో ఓ చెట్టుకు ఢీకొని పొలాల్లో పడిపోయాడు. ఇంటికి చేరుకోకపోయే సరికి రాత్రంతా గాలించినా ఆచూకీ దొరక్క పోవడంతో 6వ తేదీన వెతుకుతుండగా కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన ఓ పొలంలో రాజశేఖర్ పడిపోయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే స్థానికులు మండల కేంద్రంలోని ఓ దవాఖానకు తరలించారు. రెండు రోజుల క్రితం పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ రాజశేఖర్ మృతి చెందగా, ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య శ్రీజ, కూతురు, కుమారుడు ఉన్నారు. పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

బహుమతుల ప్రదానం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 20 : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సినారే గ్రంథాలయంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వారికి గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ బహుమతులను ప్రదానం చేసి, మాట్లాడారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు గ్రంథాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ బీ శంకరయ్య, కే మల్లయ్య, కే శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేశ్, రాధాకిషన్ తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ఇల్లంతకుంట, నవంబర్ 20 : మండలంలోని జంగంరెడ్డిపల్లిలో బుధవారం డీసీఎం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 120 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డీసీఎం వ్యవస్థాపకురాడు డాక్టర్ బహరూర్ష మాట్లాడుతూ పేద ప్రజలకు కంటి చూపు అందించడమే తమ లక్ష్యమన్నారు. మండలంలోని కొదురుపాకలో డీసీఎం దవాఖానలో కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ బిల్లా అనూషరెడ్డి, అన్వేశ్ బీజీఎం, రాజుకుమార్, పావని ఉన్నారు.

వృద్ధురాలికి కంటి పరీక్ష చేస్తున్న డాక్టర్ అనూషరెడ్డి